teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 344 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 6 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కీలక సూచనలు

**వైమానిక దాడులపై అవగాహనా మాక్ డ్రిల్స్ నిర్వహించాలి**



తెలంగాణ బ్యూరో, మే 05 (తీన్మార్ న్యూస్): పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్- పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాలు యుద్ధానికి ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఇటు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ త్రివిధ దళాల అధిపతులు వరుస కీలక సమావేశాలు నిర్వహిస్తుండగా ఏ క్షణమైనా యుద్ధం ముంచుకు రావొచ్చుననే సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. వైమానిక దాడులు జరగనున్నాయనే రహస్య సమాచారం మేరకు వైమానిక దాడులపై

మిగతా 2 లో





# వాట్సాప్ వైద్యానికి.. కవలలు మృతి

- డాక్టర్ సూచనల మేరకు గర్భిణికి నర్సులు ఆపరేషన్
- విజయలక్ష్మి ఆసుపత్రిపై ప్రభుత్వ చర్యలు
- కవలల మృతి విషయంలో రంగంలోకి జిల్లా వైద్యాధికారి
- ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు డీఎంహెచ్ఓ ప్రకటన

రంగారెడ్డి, మే 05 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం విజయలక్ష్మి ఆసుపత్రిపై ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. కవలల మృతి విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్యాధికారి రంగంలోకి దిగారు. సోమవారం సాయంత్రం ఆసుపత్రి వద్దకు వెళ్లి తనిఖీలు చేశారు. అనంతరం ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు డీఎంహెచ్ఓ వెంకటేశ్వర రావు ప్రకటించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే కవలలు మృతిచెందారని బంధువులు ఆందోళన చేస్తున్నారు. వారితో డీఎంహెచ్వో మాట్లాడారు. ఆసుపత్రిలో రోగులను 108 ద్వారా నగరంలోని ఇతర ఆసుపత్రులకు తరలించారు. ఇదిలా ఉండగా ఇటీవల ఓ గర్భిణి పురిటి నొప్పులతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రికి వచ్చింది. ఆ సమయంలో డాక్టర్ అందుబాటులో లేరు. నొప్పులు మరింత తీవ్రతరం కావడంతో నర్సులు వాట్సాప్‌లో డాక్టర్‌కు వీడియో కాల్ చేశారు. డాక్టర్ సూచనల మేరకు నర్సులు గర్భిణికి ఆపరేషన్ చేశారు. వైద్యం వికటించి తీవ్ర రక్తస్రావం అయింది. ఆ కొద్ది సేపటికే కవలలు మృతిచెందారు.







## గ్రామ గ్రామానికి వ్యవసాయ వర్సిటీ

# నాణ్యమైన విత్తనం


### జూన్ 2 నుంచి సీఎం చేతుల మీదుగా ప్రారంభం

- విత్తనాలను మండలాలకు తరలించేందుకు ఏర్పాట్లు
- దాదాపు 40 వేల మంది రైతులకు పంపిణీ
- 15 శాతం అదనంగా దిగుబడులు పెరిగే అవకాశం
- నఖిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: వ్యవసాయ శాఖ

గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం నూతన కార్యక్రమాన్ని జూన్ 2వ తేదీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఇప్పటికే అగ్రికల్చర్‌యూనిర్శిటీ, వ్యవసాయ శాఖ ఈనెలారులోగా విత్తనాలు మండలాలకు తరలించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమైంది.



02



## రోడ్లు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది

- దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోంది కేంద్ర ప్రభుత్వం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

తెలంగాణ బ్యూరో, మే 05 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని రోడ్లు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశవ్యాప్తంగా

మిగతా 2 లో

## ఐపీఎస్ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్ న్యూస్

- విధి నిర్వహణలో ఏదైనా జరిగితే రూ.2 కోట్ల ఆర్థికసాయం
- అడిషనల్ ఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారులకు రూ.1.5 కోట్లు
- పోలీసులకు సీఎం హామీ


తెలంగాణ బ్యూరో, మే 05 (తీన్మార్ న్యూస్): ఐపీఎస్ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. విధి నిర్వహణలో మరణించినా, లేదా ఏదైనా జరిగినా వారి కుటుంబాలకు రూ.2 కోట్ల ఆర్థికసాయం ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. అడిషనల్ ఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారులకు రూ.1.5 కోట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. పోలీసు అధికారులకు అనుకోని సంఘటనలు జరిగితే శాశ్వతంగా వారి

మిగతా 2 లో




## మిస్ వరల్డ్ పోటీలపై సీఎం సమీక్ష

- మే7 నుంచి జూన్ 2 వరకు జరగనున్న మిస్ వరల్డ్ పోటీలు
- పాఠశాలల విద్యార్థులకు మిస్ వరల్డ్ వేడుకలు చూయించాలి
- మే10న ప్రారంభంకానున్న అందాలపోటీలు




02



02

## ఆర్టీసీ సంఘాల నేతలతో మంత్రి పొన్నం భేటీ

- మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఆర్టీసీ సమస్యలు
- సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి


## విడుదలైన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలు

త్వరలో ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల




హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ ప్రకటించింది. అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. గత

మిగతా 2 లో



## రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూకంపం

- రిక్టర్ స్కేలుపై 3.8గా నమోదు
- అనూహ్య పరిణామంతో హడలెత్తిపోయిన ప్రజలు

## కృష్ణా జలాల సమస్య పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ప్రయత్నం

- జలసౌధలో రెండు రాష్ట్రాల అధికారులతో సమావేశం
- హాజరుకానిఏపీ అధికారులు




02

# గ్రామ గ్రామానికి వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం



హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం నూతన కార్యక్రమాన్ని జూన్ 2వ తేదీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఇప్పటికే అగ్రికల్చర్‌యూనిర్శిటీ, వ్యవసాయ శాఖ ఈనెలారులోగా విత్తనాలు మండలాలకు తరలించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12వేల గ్రామాలలోని ప్రతి గ్రామం నుండి మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు విత్తన పంపిణీ చేయనుంది. ఈ పథకంలో సుమారుగా 2500 నుంచి 3వేల క్వింటాళ్ళ ఐదు ప్రధాన పంటల విత్తనాన్ని (వరి, కంది, పెసర, మినుము, జొన్న) దాదాపు 40 వేల మంది రైతులకు పంపిణీ జరగనుంది. ఈ పథకం ద్వారా నాణ్యమైన విత్తనం పొందిన రైతులు తిరిగి ఆయా పంటలలో పండిన విత్తన పంటను ఆయా గ్రామాలలో తమతోటి రైతాంగానికి తక్కువ ధరకు అందజేయాలి. దీంతో వచ్చే మూడు సంవత్సరాలలో గ్రామంలోని రైతులందరికి నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంటాయి. దీని ఫలితంగా రైతాంగం నకిలీ విత్తనాల మోసాల బారినుండి రక్షించబడటమే కాకుండా నాణ్యమైన విత్తనం ద్వారా 10 నుంచి 15 శాతం అదనంగా దిగుబడులు పెరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు రైతు నికరాదాయం కూడా పెరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనేక రకాల కొత్త వంగడాలను అభివృద్ధి పరిచి, వాటిలో ప్రాముఖ్యం పొందిన విత్తనాలను రైతాంగానికి అందిస్తుంది. దీని ద్వారా రైతులను నాణ్యమైన విత్తనాలను వారి స్థాయిలోనే ఉత్పత్తి చేసుకొనే విధంగా ప్రోత్సహిస్తుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసి, అన్ని రకాల నాణ్యతా పరీక్షలు నిర్వహించిన విత్తనాలను పంపిణీ చేస్తోంది.



**మార్కెట్‌ల్లోకి నకిలీ విత్తనాలు**

రైతులు అప్రమత్తంగా ఉండాలి: వ్యవసాయ శాఖ

వానాకాలం సీజన్‌ప్రారంభమైతుండటంతో రైతులు ఇప్పటికే పంటలు సాగు చేసేందుకు దుక్కులు దున్ని సిద్ధం చేశారు. వర్షాలు కురువగానే పత్తి, కంది, మినుము, పెసర, వరి పంటలు వేసేందుకు విత్తనాల కోసం ప్రైవేటు విత్తన దుకాణాలను ఆశ్రయిస్తారు. దుకాణాల యాజమానులు రైతులు నాణ్యమైన విత్తనాలు గుర్తించరని నకిలీ విత్తనాలు వారికి అంటగట్టే ప్రయత్నాలు చేస్తారు. వాటిని రైతులు పొలంతో నాటితే పెరగక, కొన్న గింజలు భూమిలో ఉండిపోతాయి. దీంతో రైతులు లబోదిబోమంటూ మళ్లీ రెండోసారి కొనుగోలు చేస్తారు. ఇలాంటి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, దుకాణాల వద్ద కొనుగోలు చేస్తే తప్పకుండా రశీదు తీసుకోవాలని, ప్యాకెట్‌పై కంపెనీ పేరు ఉన్న వాటిని మాత్రమే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

## మిస్ వరల్డ్ పోటీలపై సీఎం సమీక్ష




హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): మిస్ వరల్డ్ -2025 పోటీలకు హైదరాబాద్ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ కోసం చేస్తున్న ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు హాజరయ్యారు. మే7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకూ హైదరాబాద్ వేదికగా జరగనున్న 72వ మిస్ వరల్డ్ పోటీల్లో ఎలాంటి అవాంతరాలు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హెూటళ్లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మే10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అందాలపోటీలు ప్రారంభం కానుండగా 12న బుద్ధభవన్ లో ఆధ్యాత్మిక పర్యటన ఉంటుంది. 13న చౌమహల్లా ప్యాలెస్ లో అతిథులకు ప్రభుత్వం వెల్కమ్ డిన్నర్ ఇవ్వనుంది.

**పాఠశాలల విద్యార్థులకు మిస్ వరల్డ్ వేడుకలు చూయించాలి**

రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలి. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హెూర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలి. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహా అధికారులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్




మొదటి పేజీ తరువాయి

కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని చెప్పారు. ప్రజాసేవలో మునిగి ఉన్న పోలీస్ శాఖ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ద్వారా ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. పోలీస్ శాఖలోని హెూం గార్డు నుండి ఉన్నతాధికారుల వరకు వారి పిల్లల కోసం యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్పొరేట్ స్థాయిలో స్కూల్ నిర్మించినట్టు తెలిపారు. 50 ఎకరాలను పోలీస్ స్కూల్ కోసమే కేటాయించామని అన్నారు. సీవీ ఆనంద్‌తో పాటూ ఉన్నతాధికారులు ఆ స్కూల్‌ను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు గర్వంగా చెప్పుకునేలా ఆ స్కూల్ తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పోలీస్ శాఖకు పూర్తి సహకారం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ సంఘాల నేతలతో మంత్రి పొన్నం భేటీ

### మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఆర్టీసీ సమస్యలు

### సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ఆర్టీసీ సమస్యలపై ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా సోమవారం, మంగళవారం ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. ఆర్టీసీ సమస్యలు వినడానికి నేను కానీ మా ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇస్తుంది. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. సమస్యలు తొలుగుతున్నాయి. సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నానని వెల్లడించారు. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం, ఒక్కటైన ఇబ్బంది పెట్టమా, ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు. గత 10 సంవత్సరాలుగా ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకున్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది. 2017 పే స్కేల్ 21% శాతం ఇచ్చింది. సంవత్సరానికి 412 కోట్లు భారం పడుతుంది. పిఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 1039 కోట్లు చెల్లించాం. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు 345 కోట్లు రూపాయలు చెల్లించాం. నెలవారీ సీసీఎస్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది. 1500 మంది కారుణ్య నియామకాలు చేపట్టినం ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చింది. కొత్త బస్సులు కొనుగోలు చేశాం, తార్నాక ఆసుపత్రి ని సూపర్ స్పెషాలిటీ గా మార్చామని తెలిపారు.

## విడుదలైన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలు



మొదటి పేజీ తరువాయి

నవంబర్ 23న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల కోసం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ రాత పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలకు మొత్తం 42,244 మంది దరఖాస్తు చేసుకోగా 40, 423 మంది హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన రిజల్ట్స్ ను తెలంగాణ మెడికల్ బోర్డ్ ప్రకటించింది. త్వరలోనే ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను విడుదల చేస్తామని పేర్కొంది. ఈ ఫలితాల కోసం https://mhsrb.telangana.gov.in/MHSRB/home.htm క్లిక్ చేయండి.

## రోడ్లు బాగుంటేనే దేశం అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

దేశ అభివృద్ధిని, దేశ భవిష్యత్ ను వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు ఈ నాలుగు అంశాలు నిర్దేశిస్తాయన్నారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశం కావడం వల్ల అమెరికాలో రోడ్లు బాగున్నాయనేది సరికాదు, అక్కడ రోడ్లు బాగున్నాయి కాబట్టే ఆ దేశం అభివృద్ధి చెందిందన్నారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో మహారాష్ట్ర బార్డర్ లో రూ.3,526 కోట్లతో నిర్మించిన 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ రోడ్డు, పలు అభివృద్ధి పనులు, కొత్త వంతెనల నిర్మాణం, రహదారుల విస్తరణకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన నితిన్ గడ్కరీ ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క తదితరులు హాజరయ్యారు.

**రాష్ట్రం సహకరించాలి:**

అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలను పెంచుతున్నామని ఈ పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలన్నారు. రాష్ట్రంలో నీటి సరస్సులను గుర్తిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని ఈ జిల్లాకు ఎక్కువ సార్లు రావడానికి నేను ఇష్టపడతానన్నారు. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నామని జొజిలా పాస్ టన్నెల్ వంటి క్లిష్టమైన నిర్మాణాలను చేపట్టామన్నారు. తెలంగాణలోనూ పలు జిల్లాల్లో జాతీయ రహదారులు నిర్మిస్తున్నామని హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య



తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినట్టు చెప్పారు.

**వ్యవసాయంలో కొత్త సాంకేతిక వినియోగించుకోవాలి:**

ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వెనకబడిన జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం పని చేస్తున్నాం. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలి. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్ జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని పెట్రోల్ వాహనాలకు బదులుగా ఈవీ, సీఎన్జీ వాహనాలు ఇంకా పెరగాలన్నారు. ఈవీ, సీఎన్జీ వాహనాల వినియోగంతో రవాణా ఖర్చు భారీగా తగ్గుతుందన్నారు. వ్యవసాయంలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ దేశంలో నీళ్ల కొరత లేదని నీటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అవుతున్నామన్నారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టులను కేంద్రం చేపట్టిందన్నారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి నీళ్లు వదులుకుంటున్నామన్నారు.

## నేటికీ నెరవేరని కాంట్రాక్టర్లకు ఇచ్చిన హామీ

### కాంట్రాక్టర్ల నుంచి మంత్రులు కమీషన్ తీసుకోవడం దారుణం

### ప్రభుత్వంపై ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బీజేపీ కీలక నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.10 నుంచి రూ.20 లక్షల మధ్య పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ వాటిని చెల్లించలేదని గుర్తుచేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోగా కాంట్రాక్టర్ల నుంచి మంత్రులు కమీషన్ తీసుకోవడం దారుణమన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ కూడా ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని అన్నారు. ఇంత అసమర్థ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుదించేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని సీరియస్ అయ్యారు. వృద్ధాప్య, దివ్యాంగులకు కొత్త పెన్షన్ల విషయం దేవుడెరుగు. రాష్ట్రంలో పాత పెన్షన్లు రద్దు చేయడమే గానీ, కొత్త పెన్షన్లకు ఇవ్వడం లేదని విమర్శించారు. కళ్యాణలక్ష్మి చెక్కులు పెళ్లిపందిరిలో ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు పిల్లలు పుట్టినా కూడా ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందడం లేదని అన్నారు. ఇండ్లు కట్టినా, రోడ్లు వేసినా, డ్రైనేజీలు నిర్మించినా, పెన్షన్లు ఇచ్చినా - ఇవన్నీ ప్రజల పన్నుల డబ్బులతోనే జరుగుతున్నవి. రాష్ట్ర ప్రభుత్వం తన వ్యక్తిగత జాగీరు లాగా చూపించకూడదని చెప్పారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు తీవ్ర నష్టంతో కన్నీళ్లు పెడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం నిధులతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అయినా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు కేంద్రం నిందులు వేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. మోడి కేబినెట్‌లో 27 మంది ఓబీసీ మంత్రులు, 12 మంది దళిత మంత్రులు, 8 మంది గిరిజన మంత్రులు, 5 మంది మైనారిటీ మంత్రులు ఉన్నారు. 60 శాతం పైగా బడుగు బలహీన వర్గాలకే అధికార బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా లేదని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.

## బిగ్ బాస్ సమాజానికి ఏ రకంగానూ ఉపయోగం లేదు

### కానీ బిగ్ బాస్ లో ఉన్న నీతి ఏంటి..?

### బిగ్ బాస్ షోపై సీపీఐ నేత నారాయణ తీవ్ర విమర్శలు




హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): బిగ్ బాస్ రియాలిటీ షోపై సీపీఐ నేత నారాయణ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. బిగ్ బాస్ పై మొదటి నుండి తాము పోరాటం చేస్తున్నామని చెప్పారు. బిగ్ బాస్ సమాజానికి ఏ రకంగానూ ఉపయోగం లేని షో అంటూ మండిపడ్డారు. బిగ్ బాస్ అశ్లీలతతో కూడుకున్నది, అసాంఘిక కార్యక్రమాలతో కూడుకున్నదని అన్నారు. అలా చెప్పినందుకు తనపై విమర్శలు కూడా వచ్చాయన్నారు. కానీ బిగ్ బాస్ లో ఉన్న నీతి ఏంటి అని ప్రశ్నించారు. బిగ్ బాస్ లో వందరోజుల పాటూ యువతీయువకులను పెద్దగుహలో బంధించి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తారన్నారు. అందులో అక్కా చెల్లెల్లు, ముసలివాళ్లను వేయరని, కేవలం యువతీయ-ువకులనే పంపిస్తారని అన్నారు. అన్ని రకాల సదుపాయాలు కల్పించి యువతీ యువకులను గుహలో వదిలేస్తే ఏం చేయకుండా ఉంటారా అని ప్రశ్నించారు. వంద రోజుల పాటూ గుహలో ఏం చేస్తున్నారనే చర్చ వస్తుందని అన్నారు. ఇలా చెడుతో కూడిన సంస్కృతికి ఎందుకు డబ్బులు పెట్టాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు బిగ్‌బాస్‌ను బ్యాన్ చేయాలని పోలీసులు మొదలుకొని, జిల్లా కోర్టు వరకు తిరిగానని చెప్పారు. ఎట్టకేలకు హైకోర్టు స్పందించి పిటిషన్‌ను స్వీకరించిందని అన్నారు. నాగార్జునకు, బిగ్‌బాస్ నిర్వాహకులకు కోర్టు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఇప్పుడు తనకు సంతోషంగా ఉందని అన్నారు. తన కష్టం ఫలించిందని చెప్పారు.

## కృష్ణా జలాల సమస్య పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ప్రయత్నం




హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): కృష్ణా నది జలాల విషయంలో ఏపీ తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం హైదరాబాద్ జలసౌధలో రెండు రాష్ట్రాల ఇంజినీర్లు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరుకావాలని రెండు రాష్ట్రాల అధికారులకు పిలుపునిచ్చింది. అయితే జలసౌధలో త్రిసభ్య కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి ఈఎన్సీ అనిల్ కుమార్ హాజరయ్యారు. అయితే ఏపీ నుంచి అధికారులు హాజరుకాలేదు. తాము రాలేమని కేఆర్ఎంబీకి లేఖ రాశారు. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు నిపుణులు వస్తారని లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 10న భేటీ ఏర్పాటు చేయాలని ఏపీ ఈఎన్సీ కోరింది. అలాగే కేఆర్ఎంబీ సమావేశాలు విజయవాడలో పెట్టాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూకంపం

తెలంగాణ బ్యూరో, మే 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని పలు ప్రాంతాల ప్రజలు హడలెత్తారు. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా పలుచోట్ల భూమి కంపించింది. కరీంనగర్‌లోని సుల్తానాబాద్, వేములవాడ, సిరిసిల్లతో పాటు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, మంచిర్యాల జిల్లాలోని జన్నారంలో స్వల్పంగా కంపించింది. అనూహ్య పరిణామంతో హడలెత్తిన ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపంపై స్పందించిన అధికారులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. సురక్షిత ప్రాంతాల్లో ఉండటం బెటర్ అని ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఇటీవలే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భూమి కంపించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే మరోసారి భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండంతో పాటు పలు సమీప ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే ప్రమాదం ఉందని, ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి గ్రామ పరిసర ప్రాంతాలను జాతీయ భూకంప కేంద్రంగా ఎన్‌సీఎస్ నిర్ధారించింది. తాజాగా పది కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 3.8గా నమోదైంది. సరిగ్గా సోమవారం సాయంత్రం 6 గంటల 50 నిమిషాలకు భూకంపం వచ్చింది.

## ఏపీ సైనిక్ స్కూల్స్‌లో రాష్ట్ర విద్యార్థులకు కోటా కంటిన్యూ చేయాలి

### ఎంపీ రఘునందన్ రావు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి




హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్): ఈ విద్యా సంవత్సరం ఏపీ సైనిక్ స్కూల్స్‌లో తెలంగాణ విద్యార్థులకు లోకల్ కోటా కంటిన్యూ చేయాలని ఎంపీ రఘునందన్ రావు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక వీడియో విడుదల చేశారు. సైనిక్ స్కూల్స్‌లో అడ్మిషన్స్ కోసం తెలంగాణ విద్యార్థులు సుమారు 25 నుంచి 30 వేల మంది వరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అయితే ఈ ఏడాది ఏపీ సైనిక్ స్కూల్స్‌లో 67 శాతం లోకల్ కోటాలో తెలంగాణ విద్యార్థులను తొలగించినట్లు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. ఏపీలో గత పదేళ్లుగా 67 శాతం తెలంగాణ విద్యార్థులకు లోకల్ కోటాను తొలగిస్తూ ఇచ్చిన ఈ ఉత్తర్వులపై కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో ఫోన్‌లో మాట్లాడి అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లు తెలిపారు. కొత్తగా తెలంగాణకు మూడు సైనిక్స్ స్కూల్స్ మంజూరు చేయాలని, అవి వచ్చే వరకు ఈ విద్యా సంవత్సరం ఎవరైతే ప్రవేశ పరీక్షకు హాజరయ్యారో వారందరికీ 67 శాతం లోకల్ కోటా అలాగే ఉంచాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మంత్రి సైతం సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈరోజు సాయంత్రం కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రిని కలుస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## రాష్ట్రాలకు కేంద్ర హెూంశాఖ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

అవగాహన కోసం మాక్ డ్రిల్స్ నిర్వహించాలని తెలియజేసింది. ఈనెల 7న సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాల సీఎస్ లకు, ఆయా రాష్ట్రాల విమానశ్రయాలకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. ఇరు దేశాలు యుద్ధం కోసం సన్నద్ధం అవుతుండగా తాజాగా కేంద్రం జారీ చేసిన ఈ ఉత్తర్వులు కీలక పరిణామాలను సూచిస్తున్నాయి. కాగా నేడు పాక్ మరోసారి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం చేపట్టిన నేపథ్యంఏ క్షణంలో అయినా యుద్ధం జరగవచ్చునని తెలుస్తోంది.

# ముమ్మరంగా సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగు తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో

విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత మరియు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులను అధికారులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. మంచినీరు, భక్తులు బట్టలు మార్చు గదులు, గోదావరి హారతి పనులు టైం లో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితం ప్రజాసేవకు అంకితమవ్వాలి

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి, మే 05 (తీన్మార్ న్యూస్) : పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరి శేషజీవితం ఏదో రకంగా ప్రజాసేవకు అంకితం ఇవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. వనపర్తి పట్టణంలోని ఎం వై ఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎంపీపీఎస్ ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే గులాబ్ రాణి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు గులాబ్ రాణి గారితో పాటు భర్త మాజీ ఎంపీటీసీ దామోదర్ దంపతులిద్దరికీ శాలువా, పూలమాలలతో సన్మానించారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ నుంచి అందించే బెనిఫిట్స్ అందించడంలో ఏదైనా జాప్యం జరుగుతే దానిని తన దృష్టికి తీసుకురావాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సహయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం పదవి విరమణ పొందిన గులాబ్ రాణి గారి దంపతులు ప్రజా సేవ చేయడానికి ముందుకు వస్తే తాను ఎల్లవేళలా సహకరిస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### రైతుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్



పరకాల, మే 05 (తీన్మార్ న్యూస్): సోమవారం హనుమకొండ జిల్లా పరకాల మండలంలో వెంకటాపురం గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతుల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఈ కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, సాగుఖర్చును తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం ,రైతు సోదరులకు రసీదులను భద్రపరుచుకోవడం ,పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించడం జరిగింది .వీటితో పాటుగా వెంకటాపూర్ గ్రామంలోని వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గారు, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి. రాజు ,డాక్టర్ కే .స్వాతి, వ్యవసాయ విస్తరణాధికారులు కాటంరాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటాపూర్ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## విజేందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన చల్లా



పరకాల, మే 05 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి విజేందర్ రావు తల్లి ప్రమీల ఇటీవలే మృతిచెందగా నేడు వారి కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళి అర్పించిన మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



తాడ్వాయి, మే 05 (తీన్మార్ న్యూస్): తాడ్వాయి మండలంలోని వెంగళపూర్ గ్రామానికి చెందిన తెల్లం పుల్లయ్య కుమార్తె తెల్లం ప్రియాంక అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలియగానే ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి వారి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ సర్పంచ్ జి. అరుణ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలంపేటలో నీటి సరఫరా పునరుద్ధరణ



వెంకటాపూర్, మే 05 (తీన్మార్ న్యూస్): విద్యుత్ సరఫరా సమస్యతో పాలంపేట గ్రామస్థులకి నీటి సరఫరాకి ఏర్పడిన అంతరాయం నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ డిఇ సునీత, ఏఈ లు ప్రవీణ్, రాధాక్రిష్ణ, ఎంపఓ శ్రీనివాస్ మరియు సెక్రటరీ రేవతి లు pws మోటార్ ద్వారా SC కాలనీ వాసులకి నీటి సరఫరా పునరుద్ధరించడం జరిగింది .అంతే కాకండా మిషన్ భగీరథ నీటిని కుడా సరఫరా చేసి ఇంటింటి నల్లా కనెక్షన్‌లను కూడా ధృవీకరించడం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా మిషన్ భగీరథ నీటిని నిరంతరం సరఫరా చేయడానికి కావలసిన ప్రాణాలికాలని రూపొందిస్తామని గ్రామస్తులకు వివరించడం జరిగింది.


## ప్రజా వినతులను వెంటనే పరిష్కరించాలి

### (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి



మహబూబాబాద్ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారీ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్కావెంజర్ల సంఘం వారు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాటశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయటం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు అందించాలని కోరారు. గార్ల మండలం చిన్నబంజర గ్రామానికి చెందిన తేజావత్ సక్రు నా జాబ్ కార్డు ద్వారా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పనికు ఆహార పథకం ద్వారా నాకు ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. పెద్దవంగర గ్రామానికి చెందిన ప్రజలు మండలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మీ సేవ కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలో ఎక్కువ జనాభా ఉండడం వలన ప్రతి సారీ తొర్రూరు మండలానికి వెళ్ళడం జరుగుతుందని, దయచేసి అదనపు మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు తమకు దళిత బంధు సాంక్షన్ అవటం వలన పౌల్ట్రీ ఫారం నిర్మాణాలు పూర్తి చేశామని, దళిత బంధు పథకం ద్వారా మిగిలిన డబ్బులు సాంక్షన్ చేయుటకు పలుమార్లు కార్పొరేషన్ వారికి విన్నవించుకున్నామని దయచేసి దళిత బందు ద్వారా మిగతా డబ్బులను త్వరగా సాంక్షన్ చేయగలరని కోరారు. ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి రెవెన్యూ(31), హౌసింగ్(8),పంచాయతీ (5) ఇతర శాఖలు(30) సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు తగు ఆదేశాలు చేశారు. ఈ ప్రజావాణీ లో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డి.ఆర్.డి.ఎ మధుసూధనరాజు, సి.పి.ఓ సుబ్బారావు, డి సి ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం,బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, డి.పి.ఓ హరిప్రసాద్, డి.డబ్లు.ఒ ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత,ఎల్.డి.ఎం ఆర్.సత్యనారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య పోరాట ఫలమే



నారాయణ పేట, మే 05 (తీన్మార్ న్యూస్): నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బీసీ జాగృతి సేన నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య నిర్వాంచిన బిసి నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం త్వరలో చేప్పటబోయే దేశ జనాభా గణన లోబీసీకులాలగణనచెప్పడతామని ఏప్రిల్ నెల 30 తారీకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్రకమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉప అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తెలిపారు. దేశంలో తొలిసారిగా కులగనన చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వమేనని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రమే మార్గదర్శకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఆశా స్పదమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది సమగ్ర కుటుంబ సర్వే అని, సంపూర్ణంగా బీసీ కులాల లెక్కలు ప్రకటించలేదని అన్నారు. దేశంలో తొలిసారి సంపూర్ణ కుల గణన చేపట్టింది బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రభుత్వమని తెలిపారు, కొన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వం బిసి ల కులగన నిర్ణయం మా ఉద్యమ ద్వారా అంటూన్నారు. ఒక్క రోజయినా బీసీల గురించి ఏ పార్టీ నాయకుడు అయినా మాట్లాడినరా అంటూ ఆయన మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం దేశ జనాభాగణన లో కులాల గణన చేపడతామని తీసుకున్న నిర్ణయం వెనక రాజ్యసభ సభ్యులు బీసీ దళపతి ఆర్ కృష్ణ య్య 48సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమేనని అన్నారు, కేంద్ర ప్రభుత్వం కులాల ఘనంగా చేపట్టిన వెంటనే, పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి జనాభా దామాషా నిష్పత్తినఅన్ని ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు, చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ కోరారు. అలాగే నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని. లేకుంటే స్థానిక ఎన్నికలు అడ్డుకుంటామని రాష్ట్రం మొత్తం బీసీ జాగ్రతి సేన తరఫున ఆందోళనకార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో, బిసి జాగృతి సేన నియోజకవర్గం ఉపా ధ్యక్షులు గణేష్, నాని, పాల్గొన్నారు.

## ఏటూరునాగారం నుండి మల్లూరు దేవస్థానంనకు ప్రతి 40ని. ఓ బస్సు

### వి. జ్యోత్స్న డిపో మేనేజర్ వరంగల్-2



ములుగు జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): శ్రీ మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తేదీ మే 08 నుండి మే 10 వరకు జరుగుచున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజల రవాణా సౌకర్యార్థం ఏటూరు నాగారం నుండి మల్లూరు దేవస్థానంనకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా స్వామి వారి కళ్యాణం జరిగే రోజు తేదీ 12/05/2025 న మరియు నాగవెల్లి కార్యక్రమం జరిగే రోజు తేదీ16/05/2025 న బస్సుల సంఖ్యను పెంచి ప్రతి 20 నిమిషములకు ఒక బస్సు ను ఉదయం 7 గంటల నుండి నడపబడును. కావున భక్తులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోగలరని వి. జ్యోత్స్న డిపో మేనేజర్ వరంగల్-2 అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### ప్రజావాణి ఫిర్యాదులు- 45 జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 14, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మే 05 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన చట్టం భూ భారతి చట్టం : ఎమ్మెల్యే నాగరాజు




## చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యల పరిష్కారం

వరంగల్ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్య లేని మండలంగా వర్ధన్నపేటను తీర్చిదిద్దాలని అధికారులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండలంలోని 12 రెవిన్యూ గ్రామాల్లో ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రెండు బృందాల ద్వారా సదస్సుల్లో రైతులు, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయం లోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఏలాంటి భూ సమస్యలైనా సత్వరమే పరిష్కరించాలన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను వర్ధన్నపేట మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కాల్పుల మాని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల హత్యఖండను నిలిపివేయాలి
### కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు




హనుమకొండ, మే 05 (తీన్మార్ న్యూస్): ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టు పార్టీ నాయకులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు చేపట్టాలని ఈరోజు కాకతీయ యూనివర్సిటీలోనీ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి యూనివర్సిటీ మొదటి గేటు వరకు శాంతిర్యాలి నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భారత్ బచావో నుండి విచ్చేసిన రిటైర్డ్ టీచర్ రాంబ్రహ్మం మాట్లాడుతూ మధ్యభారత దేశంలోని దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ నీ రద్దు చేసి ఆదివాసులపై జరుగుతున్న మరణహనాన్ని ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత పన్నెండు రోజులుగా ఆపరేషన్ కర్రె గుట్టల పేరుతో అక్కడ మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల సంయుక్త బలగల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుంబింగ్ నీ నిలిపివేసి బలగాలను వెంటనే వెనక్కి పంపాలని వారు కేంద్ర ప్రభుత్వానికి కోరారు. ఈ దేశ మూలవాసుల పైన పారా మిలిటరీ బాలగాలు యుద్ధం చేయడం తగదని దేశ సరిహద్దులో ఉండాల్సిన సైనికులు మధ్య భారత దేశంలో ఉన్న ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామికమని, మరో ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మావోయిస్టులు మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే ఫలు దాఫాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన, కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం వెనుక బీజేపీ ప్రభుత్వం అడవులలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి అడ్డంకిగా ఉన్న మావోయిస్టులను, ఆదివాసులను లేకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఈ ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు జిల్లా సెక్రటరీ మర్రి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, భారత్ బచావో నుండి వెంగల్ రెడ్డి, రాంబ్రహ్మం, రాజా మహమ్మద్, సాదానందం, అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మార్క శంకర్ నారాయణ లతో పాటు విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శివ, మహేష్, శివ, రాజేష్, సన్నీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# రెస్టారెంట్లు, స్వీట్స్ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం దాడులు




హనుమకొండ, మే 05 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో పలు రెస్టారెంట్లు మరియు స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు సోమవారం జరిగాయి. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీశికలతో కూడిన బృందం హనుమకొండ పట్టణంలో గల ఫుడ్ ఆన్ ఫైర్, ల్యాండ్ మార్క రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ల నందు వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, మురికితో దుర్వాసన కలిగిన రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, మరియు సుమారు 45వేల రూపాయల విలువ కలిగిన 32 కిలోల నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ కాలం చెల్లిన ఐస్ క్రీములు, పాల ప్యాకెట్లు, మసాలాపొడులు, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన కార్న్, కొబ్బరి పొడి మరియు ఇతర ఆహార ముడి సరుకులు మరియు, ఫంగస్ తో కూడుకున్న కాలీఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయలను,

గుర్తించడం, బిర్యానీ మరియు ఇతర ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో మోతాదును మించి హానికర రసాయనాలతో కూడిన రంగులను వాడటం, హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ 2006, చట్టాన్నిఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిక శాంపిలను సేకరించి హైదరాబాద్లో గల ల్యాబ్ పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్కోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విజయోస్తు సన్మాన సభ కార్యక్రమం

### జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న

జనగామ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర స్థాయిలో పది ఫలితాల్లో జనగామ జిల్లా 3వ స్థానం పొందిన సందర్భంగా జిల్లా విద్యాశాఖను అభినందిస్తూ జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను, 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించడానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విజయోస్తు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సైకిళ్ల బహుమతులు**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యా శాఖపై సమీక్షా సమావేశంలో ప్రకటించిన విధంగా జిల్లా, మండల, మేనేజ్మెంట్, సంక్షేమ వసతి గృహాల వారీగా ఉన్నత మార్కులు పొందిన (23) మంది విద్యార్థులకు ఈ సభలో సన్మానంతో పాటు వారికి సైకిళ్లను బహుమతిగా అందజేయనున్నారు. అలాగే వంద శాతం ఫలితాలు సాధించిన (152) పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలకు ప్రశంసాపత్రాలను అందిస్తారని వెల్లడించారు.

సన్మాన గ్రహీతల జాబితా సమాచారం మండల విద్యా శాఖ అధికారులకు, ప్రిన్సిపాల్స్ కు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందని, ఆహ్వానితులు నిర్దేశించిన సమయంలో హాజరై, ఈ విజయోస్తు సభను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజావాణి అర్జీలకు త్వరితగతిన పరిష్కారం

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

జూలూరుపాడు మండలం కాకర్ల రెవెన్యూ గ్రామంలో నివాసం ఉంటున్న వంగవీటి ప్రేమ కన్యాకుమారి సర్వేనెంబర్ 115/ఓ 1లో ఎకరం ఆరుకుంటల భూమి కి డిజిటల్ పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్నానని, సదరు భూమిపై అన్ని హక్కులు ఉన్నప్పటికీ పూణెం సూరయ్య తండ్రి ముత్తయ్య అను వ్యక్తి తన అనుచరులతో మా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించగా 2021 అవసరంలో పోలీసుల రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించగా భద్రాచలం మొబైల్ కోర్టు మరియు హైకోర్టు వారు తమకు అనుకూలంగా తరువులు జారీ చేసినప్పటికీ సదరు వ్యక్తి తన అనుచరులతో వ్యవసాయ పనులు చేస్తున్న మనుమడు చెక్కి లాల సందీప్ మరియు కూలీలను కర్రలతో కొట్టి దౌర్జన్యంగా బయటకు వెళ్లగొట్టారని కావున సదరు వ్యక్తిపై చట్టపర్తి చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవో మధుకు ఎండార్స్ చేశారు. సుజాతనగర్ మండలం సర్వారం కోయగూడెంలో నివాసం ఉంటున్న జరుపుల లక్ష్మణ్ తండ్రి దేర్లాకు లక్ష్మీదేవి పల్లి మండలం కారుకొండ పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల 2006వ సంవత్సరంలో ప్రభుత్వం వారు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ కొరకు పెద్ద సైజు కాలువ తన పొలం గుండా త్రవ్వేరని దానికి దాదాపు నాలుగు ఎకరాల భూమి కోల్పోయానని, కానీ కాలువలో నీళ్లు రానందున కాలువ పూడ్చాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు మరియు మట్టి అవసరం ఉన్నందున ప్రభుత్వం వారు నా భూమిలో ఉన్న కాలువను పూడ్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సుజాతనగర్ తాసిల్దార్ కు ఎండార్స్ చేయడం జరిగింది. ఇల్లందు మండలం పూబెల్లి గ్రామంలో నివాసం ఉంటున్న రైతులు తాము వ్యవసాయం వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా వ్యవసాయ భూముల్లో బోర్ వేసుకున్నాం కానీ విద్యుత్ సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, కావున ఆర్థికంగా వెనకబడినటువంటి గిరిజనులు వ్యవసాయం చేయుటకు ఉచిత విద్యుత్ మంజూరు చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ ఈ ఈ కి ఎండార్స్ చేయడం జరిగింది. పాత పాల్వంచ శ్రీనివాసపురం కాలనీలో నివాసం ఉంటున్న ఎండి షాకిర బేగం తాను ఒంటరి మహిళలని ఎటువంటి ఆధారం లేని తాను ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని, తనకి అన్ని అర్హతలు ఉన్నాయని కావున మైనార్టీ శాఖ ద్వారా రాజీవ్ యువ వికాసం రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది. పినపాక మండలం ఎల్లాపురం గ్రామం లో నివాసం ఉంటున్న చర్ప చిన్న లక్ష్మి భర్త మల్లయ్య తమకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాగలిగిన 4 ఎకరాల 20 సెంట్లు భూమి ఉన్నదని, భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఇట్టి భూమి పై తెలంగాణ ప్రభుత్వం వారు ఇస్తున్న రైతుబంధు, రైతు రుణమాఫీ తమకు ఇప్పటివరకు మంజూరు అవలేదని కావున తమకు రైతుబంధు మరియు రైతు రుణమాఫీ మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది. భద్రాచలం, సుభాష్ నగర్ లో నివాసం ఉంటున్న గండేపల్లి రామకృష్ణ తండ్రి చక్రం గత 20 సంవత్సరాల నుండి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, వికలాంగుడు అయిన తను ఇటువంటి పని చేయలేకపోతున్నాను అని కావున తనకు దివ్యాంగుల కోటాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పిడి హౌసింగ్ కు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (60) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన కె. మంగమ్మ, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోగా, తమ పేరు ఇళ్ల మంజూరి జాబితాలో లేదని, తమది నిరుపేద కుటుంబం అని, ఈ మేరకు ఇల్లు మంజూరు చేయించగలరని దరఖాస్తు చేసుకున్నారు. దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన తోరిపూరి రాములు, రెవెన్యూ శాఖకు సంబంధించి తన ఒక ఎకరం రెండు గుంటల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. లింగాల ఘనపురం మండలం, కళ్లెం గ్రామానికి చెందిన ఆరె. లక్ష్మీ నర్సమ్మ, తమ నలుగురు కుమారులు ఆస్తి మొత్తాన్ని వారి పేరు మీదకు చేసుకున్నారు. ఈ క్రమంలో నెలకు తమ పోషణను కూడా చూడటం లేదు. కావున తన ఆరు ఎకరాల ఆరు గుంటల భూమి, అలాగే మూడు ఎకరాల 16 గుంటల భూమిని తమ పేరు మీదకు చేయుట కోసం ఆర్జీ ద్వారా కోరారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన బిర్రు మల్లేష్, ఇక్కడ గత 15 ఏళ్లుగా కిరాయికి ఉంటున్నారని, తనకు వీవర్స్ కాలనీలో 100 చ. గజాల స్థలం ఉందని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఇప్పించుట గురించి విన్నవిస్తూ అర్జీ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఎల్. కవిత, తన భర్త అప్పులు భరించలేక మరణించాడని, కొడుకు, కుమార్తె ఉన్నారని, కూలీ పని చేసుకుంటూ పిల్లలను చదివించడం కష్టంగా ఉందని, ఎన్ఎఫ్బిఎస్ పథకం కింద ఆర్థిక సదుపాయం ఇప్పించుట గురించి వినతిపత్రం సమర్పించనైనది. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు

**హైదరాబాద్, మే 5:** తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు- వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## కోలుకుంటున్న శ్రీతేజ్

### పరామర్శించిన నిర్మాత అల్లు అర్జున్



**హైదరాబాద్, మే 5:** పుష్ప-2 రిలీజ్ రోజున సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్‌ను అల్లు అరవింద్ పరామర్శించారు. కొన్ని నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం శ్రీతేజ్ కొద్దీ రోజుల క్రితం ఆసుపత్రి నుండి డిశార్చి అయ్యాడు. అయితే శ్రీతేజ్ పూర్తిగా కోలుకునేందుకు మరి కొన్ని నెలలు పడుతుందని డాక్టర్లు వెల్లడించారు. అదే సమయంలో శ్రీతేజ్ ను రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలించారు. ఈక్రమంలో సోమవారం శ్రీతేజ్ ను అల్లు అరవింద్ పరామర్శించారు. పునరావస కేంద్రానికి వెళ్లి డాక్టర్లను కలిసి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ 'శ్రీ తేజ్ కోలుకోవటం కోసం మా కుటుంబం అంతా ఎదురుచూస్తోంది. శ్రీతేజ్ రోజురోజుకు కోలుకుంటున్న విషయం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. శ్రీ తేజ్ చికిత్సకు సహకరిస్తున్నారు అని చెప్పారు డాక్టర్లు. ఇప్పటికే రూ. 2 కోట్లు- శ్రీతేజ్ అకౌంట్ లో డిపాజిట్ చేసాడు అల్లు అర్జున్. త్వరలోనే శ్రీ తేజ్ మనందరి మధ్య సాధారణల పిల్లల్లా ఉంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.

## 15న పోచంపల్లి సందర్శించనున్న మిస్ పోటీదారులు

### భారీగా ఏర్పాట్లు చేసిన పర్యాటక శాఖ

**హైదరాబాద్, మే 5:** హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ 2025 పోటీలు జరగబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నట్లు పర్యాటక విభాగం అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామంగా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి, వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టైఅండ్-డై పక్రియను పరిశీలిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు. అలాగే హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక సాంస్కృతిక వారసత్వం అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ రాష్ట్ర గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ ఇంకా సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉండనుంది. దీనితో చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

**కేంద్ర,రాషాల్రు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి**

**రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి**

**కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్**

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 5:** ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు- కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు. నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.





## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ

**హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 5:** కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలిసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టె-క్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

**భూసారాన్ని పెంచితేనే మనుగడ**

**ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి**

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల**



**వికారాబాద్,మే 5 :** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు- ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు- అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు- రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## కెసిఆర్ అధికారంలోకి వచ్చేది లేదు, సచ్చేది లేదు

**రేవంత్ దెబ్బకు గిలగిల కొట్టుకుంటున్న బిఆర్ఎస్ నేత**

**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అద్దంకి దయాకర్**



**జనగామ,మే 5 :** కెసిఆర్ అధికారంలోకి వచ్చేది లేదు, సచ్చేది లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డిని తట్టుకోవడం అంత ఈజీ కాదని స్పష్టం చేశారు.జనగామ జిల్లా పాలకుర్తిలోని బృందావన్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ తీరును తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా ఆ సభలో కేసీఆర్ తన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావులకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. అలాగే.. నువ్వు ఉద్యమ నాయకుడి అని చెప్పుకుంటావు. 9 సంవత్సరాలుగా సీఎంగా ఉన్నావు. ఒక్క సభ కోసం వందల కోట్లు ఖర్చు పెట్టావు. కానీ, రేవంత్ రెడ్డి ఒక్కరే నిన్ను రాజకీయంగా పూర్తిగా కుదిపేశాడు. ఆ దెబ్బకి నీవు ఇప్పటివరకు కోలుకోలేదని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, కేటీఆర్ ను బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అన్నావు.. కానీ, ఆ గ్యారేజ్‌లో తానే తన కొడుకును సంపేస్తున్నాడు అని విమర్శించారు. బీజేపీ పార్టీపై కూడా అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ఒక బిల్లా రంగ పార్టీ. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు బిల్లా రంగ నాయకులుగా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు కులగణనకు వ్యతిరేకంగా మాట్లాడిన బీజేపీ నాయకులు, ఇప్పుడు మోడీ ప్రభుత్వం కులగణన చేస్తామంటే సంతోషంగా స్పందిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ లక్షయం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమేనని దయాకర్ పేర్కొన్నారు. నాకు పార్టీ నుండి అవకాశం రాకపోయినా ఎప్పుడూ బాధపడలేదని, పార్టీ ఎప్పుడైనా నన్ను గుర్తిస్తుందని నమ్మకం ఉందని ఆయన అన్నారు. పార్టీ నన్ను గుర్తించి ఎమ్మెల్సీ పదవిని ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ వాడుకునే వదిలేసే పార్టీ కాదు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చే పార్టీ అదే కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరిరామ్ ఆర్థిక లావాదేవీలపై ఆరా

### లాకర్లు తెరిపించే చర్యలు మొదలు

హైదరాబాద్, మే 5: ఆదాయానికి మించి ఆస్తుల కేసులో కాళేశ్వరం ప్రాజెక్ట్ మాజీ ఈఎన్‌సీ హరిరామ్ కస్టడీ కొనసాగుతోంది. ఐదురోజుల కస్టడీలో భాగంగా ఏసీబీ అధికారులు నాలుగో రోజు ఆయనను ప్రశ్నించారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలను పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు వాటి కొనుగోళ్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. సోదాల్లో భాగంగా గుర్తించిన బ్యాంకు లాకర్లు తెరిపించేందుకు చర్యలు ప్రారంభించారు. ఈరోజు బ్యాంకు లాకర్లు తెరిచే అవకాశం ఉంది. వాటిని తెరిస్తే మరికొన్ని కీలక పత్రాలు, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటు-ందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలోనూ ఏవైనా ఆస్తుల పత్రాలు లభిస్తే వాటి ఆధారంగా కూడా హరిరామ్‌ను మరింత లోతుగా ప్రశ్నించే అవకాశం ఉంది. హరిరామ్‌ను ఐదురోజుల పాటు- కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఈరోజు నాలుగోరోజు విచారణ కొనసాగుతోంది. అయితే గడిచిన మూడు రోజుల విచారణలో కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బంజారాహిల్స్ ఏసీబీ ప్రధాన కార్యాలయంలో హరిరామ్‌ను దాదాపు ఐదు మంది అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు వందల కోట్లు- ఆస్తులు కూడబెట్టినట్లు- ఇప్పటికే అధికారులు ఓ అంచనాకు వచ్చారు. ఇంకా బినామీ ఆస్తులకు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈరోజు సాయంత్రం లోగా బ్యాంకు లాకర్లను కూడా తెరిచే అవకాశం ఉంది. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బంగారం, ఇతరత్రా కీలకమైన డాక్యుమెంట్లు- దొరికితే వాటికి సంబంధించి కూడా పూర్తి స్థాయిలో విచారణ కొనసాగించే అవకాశం ఉంది. కొండాపూర్, మాధాపూర్, శివారు ప్రాంతాల్లో హరిరామ్‌కు సంబంధించిన విల్లాలు ఉన్నట్లు- గుర్తించి.. వాటి పత్రాలను సీజ్ చేశారు. మూడు రోజుల విచారణలో ఏసీబీ అధికారులకు హరిరామ్ సహకరించడం లేదని సమాచారం. దీంతో నేడు, రేపటి విచారణ చాలా కీలకమని చెప్పుకోవచ్చు.

ఈ రెండు రోజుల విచారణ తర్వాత ఎలాంటి అంశాలు వెలుగులోకి వస్తాయి.. రిమాండ్‌కు తరలించే సమయంలో ఎలాంటి కీలక అంశాలు రాబట్టారు అనే విషయాలను రిమాండ్ రిపోర్టులో పేర్కొనే అవకాశం ఉంది. ఈరోజు మధ్యాహ్నం తరువాత హరిరామ్‌ను తీసుకెళ్లి బ్యాంకు లాకర్లు ఓపెన్ చేసి అక్కడే విచారణ జరిపే ఛాన్స్ ఉంది.

# ఉగ్రదాడిపై మనకేం సంబంధం

## భారత్ విమానాలను కూల్చేయాలన్న ఎంపి ఒమర్

## దాడికి దిగితే ధీటుగా జవాబిస్తామన్న ఆర్మీ చీఫ్



**ఇస్లామాబాద్, మే 5:** పహల్గాం ఉగ్రదాడిపై పాక్ జాతీయ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్ష నేత, పీటీఐ మద్దతుతో గెలిచిన ఎంపీ ఒమర్ అయూబ్ భారత్‌పై విషం కక్కారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం దాడిపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చర్చ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు న్యూఢిల్లీకి దాసోహం అన్నట్టుగా ఉన్నాయని ఆక్షేపణ తెలిపారు. దాడితో పాక్‌కు సంబంధం లేదన్నారు. భారత్‌పై దాడిచేసి వారి విమానాలు నేలకూల్చాలన్నారు. పహల్గామ్ మనకు ఎంతో దూరం..అక్కడకి వెళ్లి మనమెలా దాడి చేస్తామని అన్నారు. ఇదిలావుంటే ఈ నేపథ్యంలో పాక్ పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమ దేశంపై ప్రతీకార చర్యలకు పాల్పడితే.. దానికి దీటుగా బదులిస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. భారత్ నుంచి ఏదైనా దాడి జరిగిన వెంటనే తమ సైన్యం చురుగ్గా ప్రతిస్పందిస్తుందని మునీర్ వ్యాఖ్యానించారు. తాము ప్రాంతీయ శాంతికి కట్టుబడి ఉన్నప్పటికీ..జాతీయ ప్రయోజనాలను, దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి తమ సైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే.. పహల్గాం దాడికి వారం రోజుల ముందు మునీర్ పాకిస్థాన్‌లో చేసిన కశ్మీర్‌పై చేసిన ప్రసంగమే కారణమై ఉండొచ్చని భారత నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. మన కశ్మీరీ సోదరుల పోరాటంలో.. వారిని ఒంటరిగా వదిలేయం. మన జీవితంలోని ప్రతి అంశంలోనూ హిందువుల కంటే భిన్నమని భావించిన మన పూర్వీకుల ఆలోచనలను అప్పుడే వారు గుర్తుంచుకుంటారు. మన మతాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు భిన్నమైనవి. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనవి రెండు దేశాలు' అని మునీర్ వ్యాఖ్యానించారు. ఆ తర్వాతే పహల్గాం దాడి చోటుచేసుకుంది. అదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణా, నిఘా విమానాలను కరాచీ నుంచి లాహోర్, రావల్పిండి బేస్‌లకు తరలించడం అనుమానాలను బలపరుస్తోంది. 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ వాహనంపై దాడి జరిగినప్పుడు మునీర్ పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అధిపతిగా ఉన్నారు. ఆ దాడి ఆయన కనుసన్నల్లోనే జరిగిందని చెబుతారు. ఇప్పుడు ఆయనే ఆర్మీ చీఫ్ కావడంతో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకను ఉసిగొల్పుతున్నారనే ఆరోపణలున్నాయి.




## ప్రైవేట్ ఆస్పత్రిలో సిజేరియన్.. కవలల మృతి

**రంగారెడ్డి, మే 5:** ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది. ఆస్పత్రిలో గర్భవతికి సిజేరియన్ నిర్వహించగా.. కవల శిశువులు మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు. వీడియో కాల్ ద్వారా నర్సులతో ఆపరేషన్ చేయించారని వాళ్లు మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలని ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్తత ఏర్పడింది.

## కాశ్మీర్‌లో అభివృద్ధికి ఆటంకం లేకుండా చర్యలు

### సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి

**శ్రీనగర్, మే 5:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో పరిపాలన, అభివృద్ధి పనులు ఆగకుండా చూడాలని కేంద్రం సూచించినట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన కొనసాగాలని ప్రధాని మోదీ చెప్పినట్లు- ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సెక్రటేరియట్‌లో మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో ఒమర్ అబ్దుల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడితో రాష్ట్రంలో ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదని ఇటీవలి సమావేశంలో ప్రధాని మోదీ సూచించారు. ఈ మేరకు కేందప్రభుత్వం బాధ్యతలు తీసుకుంటుందని కూడా ఆయన హామీ ఇచ్చారు. పహల్గాం దాడి అనంతరం దేశం మొత్తం జమ్మూకశ్మీర్‌కు బాసటగా నిలుస్తోంది. ఇదే తరుణంలో త్వరలో జరగనున్న అమర్‌నాథ్ యాత్రను సజావుగా నిర్వహించేలా సమష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నా.. పరిపాలన, ప్రజా కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదు. ఈ మేరకు ఎన్ని చర్యలైనా తీసుకోవాలి. ఎంత ఖర్చయినా భరించాలని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవంపై ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. ఉగ్రదాడి నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేయలేదు. కశ్మీర్‌లో ఏప్రిల్ 19న రైలును ప్రారంభించాల్సి ఉండగా.. ఉద్రిక్తతల కారణంగా వాయిదా వేశాం. త్వరలో రైలు, బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేసి తీరుతాం. రానున్న ఆరు నెలలు పరిపాలన, ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం పనిచేయాలి. పాలన కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకూడదని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.



## ఎండల తీవ్రతతో తగ్గిన కూరగాయల సాగు

### కూరగాయల ధరల్లో పెరుగుదల




**హైదరాబాద్, మే 5:** మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీనికితోడు దిగుబడులు కూడా తగ్గాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.60కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.

## సింధూనది ప్రాజెక్టుల సామర్థ్యంపెంపు

### గుట్టుచప్పుడు కాకుండా వేగంగా పనులు

**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ఇప్పటికే ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా.. తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. ఈ రెండు హైడ్రోపవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పనులు మొదలుపెట్టినట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ కథనం వెలువరించింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలి చర్యగా నిపుణులు చెబుతున్నారు. గత గురువారం నుంచి ఒక రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీ చూసుకొంటోంది. కాకపోతే పాక్‌కు ఇప్పటికిప్పుడు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం సాధ్యం కాకపోయినా.. భవిష్యత్తులో మాత్రం సమస్యలు ఎదురుకావచ్చని నిపుణులు చెబుతున్నారు. సింధు జలాల ఒప్పందం కిందకు వచ్చే నదులపై ఇలాంటివి దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిల్లో నిల్వ సామర్థం పెంచితే మాత్రం పాక్‌కు నీటి కరవు తప్పదు. బురదను, నీటిని బయటకు పంపే ఫ్లషింగ్ ప్రక్రియ కారణంగా విద్యుత్తును మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసే అవకాశంతో పాటు-.. టర్బైన్ దెబ్బతినకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో.. పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు. ఇక ఈ ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తే.. ఎదుర్కొనేందుకు పాక్ వద్ద పరిమిత ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. ఈ ఒప్పందానికి మధ్యవర్తి అయిన ప్రపంచ బ్యాంక్ వద్దకు వెళ్లడం తప్ప మిగిలిన వాటివల్ల దానికి పెద్దగా ప్రయోజనం లేదు.



## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

### ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ

### మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ, మే 5:** భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ-జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీ-వల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ- అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధిస్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు. ది

## ఎండబెట్టిన మొక్కజొన్న అగ్నికి ఆహుతి

### లబోదిబోమంటున్న అన్నదాతలు

**వరంగల్, మే 5:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మొగిలిచర్లలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎండబెట్టిన మక్క పంట అగ్నికి ఆహుతయ్యింది. గీసుకొండ నుంచి మొగిలిచెర్లకు వెళ్లే రహదారిపై విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో ఉన్న సుమారు 30 ఎకరాల మొక్కజొన్న చేను ఉంది. ఇటీవల రైతులు చేలల్లోని మొక్కజొన్న కంకులను ప్రధాన రహదారిపై ఎండలో ఆరబెట్టారు. రహదారిపై రైతులు 30 ఎకరాలకు సంబంధించిన మొక్కజొన్న కంకులను ఎండలో ఆరబెట్టారు. రాత్రి ఓ రైతు చేనులో మొక్కజొన్న చొప్పను కాల్చేందుకు నిప్పుపెట్టగా.. ప్రమాదవశాత్తు అది దావానలంలా వ్యాపించింది. కొన్ని క్షణాల్లోనే పక్కనే ఉన్న చేలకు మంటలు అంటు-కుని తీవ్రరూపం దాల్చాయి. భారీగా ఎగిసిపడిన అగ్నికీలలను ఆర్పేందుకు స్థానికులు యత్నించినా.. మంటలు అదుపులోకి రాలేదు. దీంతో వరంగల్ నుంచి రెండు ఫైరింజిన్లను రప్పించి మంటలను అదుపు చేశారు. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటే

### ఓకే కంపెనీ డైరెక్టర్లు వారు.. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్,మే 5 :** కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఒకే కంపెనీకి చెందిన డైరెక్టర్లలాంటి వారని విమర్శలు చేశారు. సోమవారం జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.రైతులు సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు ఇస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. దేశంలోనే నిజామాబాద్ ప్రాంతంలో ప్రగతిశీల రైతులు ఉన్నారని అన్నారు. ప్రతి పంటపై అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఏర్పడే పరిశ్రమలకు ఇందూరు ప్రాంతం ఎంతో అనుకూలమని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు లక్ష కోట్ల నిధులు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులను వెంటనే పంపించి వేయాలని ప్రభుత్వాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. బోధన్ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనదేశానికి జగద్గురువు అని అభివర్ణించారు. వచ్చే 2029 ఎన్నికల్లో ఇందూరు సెగ్మెంట్‌లో బీజేపీకి 70 శాతం ఓట్లు-వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏనాడైనా ముస్లింలు బీజేపీకి ఓట్లు- వేస్తారా అని ప్రశ్నించారు. హిందూ ప్రాణాలకు లెక్కేలేదని చెప్పారు. తెలంగాణలో పాకిస్తానీయులు ఒక్కరూ కూడా ఉండవద్దని అన్నారు. హిందూ రాష్ట్ర స్థాపనకు ఇందూరు నుంచే పునాది పడుతోందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.



# వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

## టెస్టుల్లో ఆసీస్ దే పై చేయి!.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు

అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగించడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్టం చేసే అవకాశముంది.

## కొనసాగుతున్న పంత్ వైఫల్యాల బాట



లక్నో సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపరం కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయి, పరాజయాల హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 37 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ లో జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ అంచనాలకు తగినట్లుగా రాణించలేకపోయాడు. 237 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన లక్నోకు శుభారంభం దక్కలేదు. 71 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా భారీ ఛేదనలో లక్నోను ఆదుకోవడంలో పంత్ విఫలమయ్యాడు. కేవలం 17 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. అతను ఔటైన విధానంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతారాహిత్యంగా ఆడి, వికెట్ పారేసుకున్నాడు. ఈ సందర్భంగా జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా హావభావాలపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీనిపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హెూరెత్తిస్తున్నారు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు నాయకత్వం వహించిన పంత్.. ఈ ఏడాది నుంచి లక్నోకు సారథ్యం వహిస్తున్నాడు. రూ.27 కోట్ల భారీ ధరకు అతడిని కొనుగోలు చేసిన లక్నో యాజమాన్యం.. పంత్ ఆటతీరుపై నిరాశ జనకంగా ఉంది. ఈ సీజన్ లో 11 మ్యాచ్ లాడిన పంత్.. 10 ఇన్నింగ్స్ ల్లో బరిలోకి దిగాడు. ఇందులో కేవలం 128 పరుగులు చేసి నిరాశ పర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై మాత్రం 63 పరుగులతో రాణించాడు. ఈ సీజన్ లో కేవలం 12 సగటు, వందలోపు స్ట్రైక్ రేట్ తో నిరాశపర్చాడు. కీలకమైన పంజాబ్ తో మ్యాచ్ లోనూ విఫలమయ్యాడు. ధర్మశాలలో పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో అన్ని రంగాల్లో విఫలమైంది. ఫస్ట్ బౌలర్లు తేలిపోవడంతో 236 పరుగులను లక్నో సమర్పించుకుంది. సరైన లైన్ అండ్ లెంగ్త్ లేకపోవడంతోపాటు గాడి తప్పిన బౌలింగ్ ను పంజాబ్ బ్యాటర్లు పండుగ చేసుకున్నారు. ఇక బ్యాటింగ్ లో టాపార్డర్ ఘోరంగా విఫలమవడం జట్టు అవకాశాలను దెబ్బ తీసింది. పంత్ కూడా నిర్లక్ష్యంగా ఆడటంతో జట్టుకు ఓటమి తప్పలేదు. ఇక పేలవమైన ఫీల్డింగ్ తో పలు క్యాచ్ లను జారవిడవడం కూడా లక్నోకు శాపంగా మారింది. ఇక ఈ సీజన్ లో మిగిలిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిస్తే తప్ప, లక్నో ప్లే ఆఫ్స్ కు చేరుకునే అవకాశం లేదు. తన చివరి మూడు మ్యాచ్ లను ఆర్సీబీ, జీటీ, సన్ రైజర్స్ హైదరాబాద్ లతో లక్నో ఆడనుంది. ప్రస్తుతం 10 పాయింట్లతో లక్నో సూపర్ జెయింట్స్ ఏడో స్థానంలో ఉంది.

# హైదరాబాద్ ఆశలపై నీళ్లు

**సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు ఆవిరి**
**వర్షం కారణంగా ఢిల్లీతో మ్యాచ్ రద్దు**
**ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయింపు**



**హైదరాబాద్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో డిఫెండింగ్ రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరాటం ముగిసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఉప్పల్ వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. సరిగ్గా సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ సమయానికి భారీ వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. వర్షం ఆగిపోయినా.. మైదానం మొత్తం చిత్తడిగా మారిపోయింది. దాంతో కాసేపు వేచి చూసిన అంపైర్లు మ్యాచ్‌ను కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. ఈ నిర్ణయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ అవకాశాలు ఆవిరయ్యాయి. ఈ మ్యాచ్ గెలిచి ఉంటే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కాస్తో కూస్తో ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉండేవి. వర్షం కారణంగా రద్దవ్వడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఖాతాలో ఓ పాయింట్ చేరింది. దాంతో 11 మ్యాచ్‌ల్లో ఆరెంజ్ ఆర్మీ మూడు విజయాలతో 7 పాయింట్స్‌తో 8వ స్థానంలో నిలిచింది. చివరి మూడు మ్యాచ్‌లు గెలిచిన ఆరెంజ్ ఆర్మీ ఖాతాలో 13 పాయింట్స్ చేరుతాయి. సన్‌రైజర్స్ పేలవ ప్రదర్శనతో అభిమానులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. నెక్స్ట్ సీజన్‌కు బెటర్ లక్ చెబుతున్నారు.

**కమిన్స్ మెరుపులు..**

అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(3/19) నిప్పులు చెరిగాడు. దీంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 133 పరుగులు మాత్రమే చేసింది. ట్రిస్టన్ స్టబ్స్(36 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్), అషుతోష్ శర్మ(26 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 41) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కమిన్స్‌కు తోడుగా.. జయదేవ్ ఉనాద్కత్, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీసారు. ప్యాట్ కమిన్స్ సంచలన ప్రదర్శనతో సన్‌రైజర్స్ టీమ్ ఓనర్ కావ్య మారన్ సంతోషంతో ఎగిరి గంతేసింది. ఆరెంజ్ ఆర్మీ బౌలింగ్ ప్రదర్శనను తెగ ఆస్వాదించింది.

**ఢిల్లీ చెత్త రికార్డు..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. ఇన్నింగ్స్ తొలి బంతికే కరుణ్ నాయర్(0) గోల్డెన్ డక్‌గా పెవిలియన్ చేర్చిన ప్యాట్ కమిన్స్.. తన మరుసటి ఓవర్ ఫస్ట్ బాల్‌కు ఫాఫ్ డుప్లెసిస్(3)ను ఔట్ చేశాడు. మూడో ఓవర్ తొలి బంతికి అభిషేక్ పోరెల్(8)ను పెవిలియన్ చేర్చాడు. ఈ ముగ్గుర్ని కమిన్స్.. కీపర్ క్యాచ్‌గానే పెవిలియన్ చేర్చడం గమనార్హం. పిచ్ నుంచి లభించిన సహకారాన్ని అందిపుచ్చుకున్న కమిన్స్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. అక్షర్ పటేల్(6)ను హర్షల్ పటేల్ ఔట్ చేయడంతో పవర్ ప్లేలో ఢిల్లీ క్యాపిటల్స్ 4 వికెట్లు కోల్పోయి 26 పరుగులే చేసింది. ఈ సీజన్‌లో ఢిల్లీకి ఇదే అత్యల్ప పవర్ ప్లే స్కోర్ కావడం విశేషం.




**అనవసర రనౌట్..**

పవర్ ప్లే అనంతరం కేఎల్ రాహుల్(10)ను జయదేవ్ ఉనాద్కత్ ఔట్ చేయడంతో ఢిల్లీ 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో ట్రిస్టన్ స్టబ్స్, విప్రజ్ నిగమ్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఆచితూచి ఆడిన ఈ ఇద్దరూ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించారు. 33 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీ.. అనవసర తప్పిదంతో మూల్యం చెల్లించుకుంది. సమన్వయ లోపంతో విప్రజ్ నిగమ్(18) రనౌట్‌గా వెనుదిరిగాడు. విప్రజ్ చెప్పిన వినకుండా రెండో పరుగుకు పరుగెత్తిన ట్రిస్టన్ స్టబ్స్ అతని ఔట్‌కు కారణమయ్యాడు. అంతకుముందు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అషుతోష్ శర్మ, ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి జట్టును ఆదుకున్నాడు. కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్ ఓవర్లు అయిపోవడంతో.. ఈ ఇద్దరూ బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడారు. జీషన్ అన్సారీ, హర్షల్ పటేల్‌లను టార్గెట్ చేసి పరుగులు రాబట్టారు. దాంతో 100 పరుగులైనా చేస్తుందా అనిపించిన ఢిల్లీ 133 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది.

# 'పెద్ది' షాట్ ఆడిన ఢిల్లీ ప్లేయర్..



ఢిల్లీ క్యాపిటల్స్ యువ ప్లేయర్ సమీర్ రిజ్వీ .. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' మూవీ గ్లింప్స్‌లోని క్రికెట్ షాట్‌ను రీక్రియేట్ చేశాడు. స్టెప్ ఔటై.. పిచ్‌ను బ్యాట్‌తో గుద్ది ఆడే ఈ షాట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఈ షాట్‌ను సమీర్ రిజ్వీ ఆడాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఢిల్లీ క్యాపిటల్స్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. పెద్ది సినిమా గ్లింప్స్‌లోని హిందీ డైలాగ్స్‌ను ఈ వీడియోకు ఉపయోగించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కీలక పోరుకు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఈ షాట్‌ను రీక్రియేట్ చేసింది. ఉప్పల్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఈ వీడియోను షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ వీడియోకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫిదా అయ్యాడు. థ్యాంకూ అంటూ ట్వీట్ చేశాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆల్‌ది బెస్ట్ చెప్పాడు. అంతేకాకుండా ఆరెంజ్ ఆర్మీతో జాగ్రత్త అంటూ హెచ్చరించాడు. 'పెద్ది ఫస్ట్ షాట్‌ను రీక్రియేట్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ధన్యవాదాలు. నేటి మ్యాచ్‌కు ఆల్‌ది బెస్ట్. సన్‌రైజర్స్ బలంగా పుంజుకునే ప్రయత్నం చేస్తుంది. జాగ్రత్తగా ప్రిపేర్ అవ్వండి.'అని ఎక్స్‌వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ పెద్ది షాట్ రీక్రియేట్ వీడియోను కూడా జత చేశాడు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో చెర్రీ 16వ సినిమాగా 'పెద్ది' చిత్రం తెరకెక్కుతుంది. ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమాను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పెద్ది ఐకానిక్ క్రికెట్ షాట్‌ను మ్యాచ్‌లో ఆడొచ్చా? అనే సందేహం క్రికెట్ అభిమానులకు నెలకొంది. అయితే ఈ షాట్‌ను ఆడటం చాలా కష్టం. ఆడే ప్రయత్నం చేసినా బ్యాటర్లకు గాయమయ్యే అవకాశాలు ఉన్నాయి. బ్యాటర్‌కు అంత సమయం దొరకడం కష్టం. స్టెప్ ఔటై.. బ్యాట్‌ను క్రీజుతో గుద్దితే అంపైర్ ఊరుకోడు. రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటాడు. బ్యాట్‌తో బలంగా క్రీజును గుద్దితే .. పిచ్ డ్యామేజ్ అవుతుంది. ఈ సీజన్ ఆరంభంలో వరుస విజయాలతో టాప్ లేపిన ఢిల్లీ.. ఆ తర్వాత వరుస పరాజయాలతో చతికలపడింది. ప్రస్తుతం 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఢిల్లీ ప్లే ఆఫ్స్ చేరాలంటే తమ చివరి 4 మ్యాచ్‌ల్లో రెండు గెలవాలి. ప్లే ఆఫ్స్ చేరడానికి ప్రతీ జట్టు 16 పాయింట్స్ సాధించాల్సి ఉంటుంది. రన్‌రేట్ కూడా మెరుగ్గా ఉండాలి. టాప్-2లో నిలవాలంటే 18-20 పాయింట్స్ సొంతం చేసుకోవాలి. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్‌తో జరిగే నేటి మ్యాచ్‌లో ఢిల్లీ గెలవడం అత్యంత కీలకం.

# ఆర్‌సీబీ మ్యాచ్‌లకు కోట్లలో వ్యూస్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత 17 సీజన్లు ఒక్క టైటిల్ గెలవకున్నా ఆర్‌సీబీ అభిమాన గణం ఇసుమంత కూడా తగ్గలేదు. 'ఈ సాల కప్ నమ్‌దే'అంటూ ప్రతీ సీజన్‌లో ఊరించి ఊసురుమనించినా.. ఆ జట్టుపై ఆదరణ పెరిగిందే తప్పా ఏ మాత్రం తగ్గలేదు. ఒక్క టైటిల్ గెలవలేదని ప్రత్యర్థి జట్ల అభిమానులు గేలి చేసినా.. ఆర్‌సీబీ ఫ్యాన్స్ వెనకడుగు వేయలేదు.. జెర్సీలు మార్చలేదు. ఇంకా జట్టుపై ప్రేమను పెంచుకున్నారు. ఈ విషయం మరోసారి స్పష్టమైంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో జియోహాట్ స్టార్ వేదికగా ఆర్‌సీబీ మ్యాచ్‌లకే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఐదేసి టైటిళ్లు గెలిచామని గొప్పగా చెప్పుకునే ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లను కూడా ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఆర్‌సీబీ మ్యాచ్‌లను కోట్ల మంది వీక్షించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి జియో హాట్‌స్టార్ 'క్యూములేటివ్ వ్యూస్' జాబితా ప్రకారం ఆర్‌సీబీ మ్యాచ్‌లకే రికార్డ్ వ్యూస్ వచ్చాయి. ఒక వీడియో లేదా లైవ్ స్ట్రీమ్(ప్రత్యక్ష ప్రసారాన్ని)ను మొత్తం ఎన్నిసార్లు చూశారో తెలిపే సంఖ్య. ఒక వ్యక్తి ఒక వీడియోను చాలాసార్లు చూసినా, ప్రతి వీక్షణను లెక్కిస్తారు. ఉదాహరణకు, ఒక వీడియోకు 100 క్యూములేటివ్ వ్యూస్ ఉంటే..ఆ వీడియోను ప్రజలు మొత్తం 100 సార్లు చూశారని అర్థం. ఎంత మంది యూజర్స్ అనే లెక్కతో సంబంధం లేకుండా మొత్తం వ్యూస్‌ను పరిగణలోకి తీసుకొని లెక్కిస్తారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య జరిగిన ఆరంభ మ్యాచ్‌కు మొత్తం 41.4 కోట్ల క్యూములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డ్. ఆ తర్వాత బెంగళూరు వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌కు 37.3 క్యూములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఆర్‌సీబీ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు 34.1 వ్యూస్, ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్‌కే 34 కోట్లు వ్యూస్ రాగా.. సీఎస్‌కే వర్సెస్ ముంబై మ్యాచ్‌కు 30.9 కోట్ల వ్యూస్ మాత్రమే వచ్చాయి. జియోహాట్ స్టార్ విడుదల చేసిన టాప్-8 మ్యాచ్‌ల వ్యూస్ జాబితాలో ఆరు ఆర్‌సీబీ మ్యాచ్‌లే ఉండటం గమనార్హం.

**ఆర్‌సీబీ వర్సెస్ కేకేఆర్ - 41.4 కోట్లు.**
**ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే - 37.3 కోట్లు.**
**ఆర్‌సీబీ వర్సెస్ ఎంఐ - 34.1 కోట్లు.**
**ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే - 34 కోట్లు.**
**సీఎస్‌కే వర్సెస్ ఎంఐ - 30.9 కోట్లు.**
**ఆర్‌సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ - 28.8 కోట్లు.**
**ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ ఆర్ఆర్ - 28.6 కోట్లు.**
**ఆర్‌సీబీ వర్సెస్ ఆర్ఆర్ - 27.9 కోట్లు.**



## కోహ్లి ఒక్క లైక్ తో.. ఒక్క రాత్రిలో మారిన నవనీత్ జీవితం

సోషల్ మీడియాలో అత్యంత పాపులర్ ఇన్ స్టా గ్రామ్. ట్విటర్, ఫేస్ బుక్, యూ ట్యూబ్ వంటివి ఎన్ని ఉన్నా.. ఇన్ స్టా క్రేజే వేరు.. అందుకే సెలబ్రిటీలు అందరూ ఇన్ స్టా గ్రామ్ ను లైక్ చేస్తుంటారు. ఇక ఈ యాప్ లో మోస్ట్ పాపులర్ విరాట్ కోహ్లి. అతడి ఫాలోవర్ల సంఖ్య 271 మిలియన్లు. virat.kohli. ఇదీ కోహ్లి ఇన్ స్టా ఖాతా. దీంట్లో ఒక్క పోస్టు పెట్టినా లక్షల్లో వ్యూస్.. కోట్లలో సంపాదన. ఆ మధ్య ఫాలోవర్లు, ఆదాయం విషయంలో ఇన్ స్టాలో అన్ని రికార్డులు బద్దలుకొట్టాడు కోహ్లి. ఇక ఇటీవల కోహ్లి చేసిన చిన్న పొరపాటు లైక్.. చాలా వరకు వెళ్లింది. దానికి కారణం అవనీత్ కౌర్. సోషల్ మీడియాలో తన ఫొటో షూట్ లతో, వీడియోలతో నిత్యం హాట్ హాట్ గా కనిపించే అవనీత్ పోస్ట్ ను ఇటీవల కోహ్లి పొరపాటున లైక్ కొట్టాడు. అంతే.. ట్విటర్, ఇన్ స్టాలో నవనీత్ రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. పైగా తాను ఎంతో ఇష్టపడే భార్య అనుష్క శర్మ పుట్టిన రోజునే కోహ్లి అనూహ్యంగా నవనీత్ పోస్ట్ కు లైక్ కొట్టాడు. ఏం జరిగినా ఇట్టే పసిగట్టే సోషల్ మీడియా.. నవనీత్–కోహ్లి విషయాన్ని రచ్చరచ్చ చేసింది. దీంతో కోహ్లి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అయితే, ఇదంతా నవనీత్ కు చాలా మేలు చేసిందట. ఇప్పుడిప్పుడే టీవీ, సినిమా రంగాల్లో పేరు తెచ్చుకుంటున్న ఆమెను బాగా పాపులర్ చేసిందట. కోహ్లి లైక్ తో.. ఒక్క రాత్రిలో.. కోహ్లి లైక్ తో ఒక్క రాత్రిలో నవనీత్ సోషల్ మీడియా ఫేట్ మారిపోయిందట. ఎంతగా అంటే.. ఒక్క రాత్రిలో 5 లక్షల మంది ఫాలోవర్లు పెరిగేంతగానట. అడ్వర్టయిజ్ మెంట్ల కోసం కూడా క్యూలు కడుతున్నారట. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఉద్దేశంతో నవనీత్.. ఏకంగా తన ఇన్ స్టా పోస్టుకు తీసుకునే పారితోషికాన్ని 30 శాతం పెంచేసిందట.

## స్టార్ బ్యూటీల సరసన ఆపరేషన్ బ్యూటీ!

వైఆర్ ఎఫ్ స్పై యూనివర్స్ లో భాగంగా తొలి మహిళా గుఢాచర్య చిత్రం ఆల్ఫా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. అలియాభట్ , శర్వారీ వాఘ్ ప్రధాన పాత్రల్లో శివ్ రావెల్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. మునుపెన్నడు చూడని భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతుంది. వైఆర్ ఎఫ్ బ్యానర్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. అలియా, శర్వారీ వాఘ్ సాహసోపేతమైన సన్నివేశాలతో అలరించడ ఖాయమంటూ ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. రియలిస్టిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం నటీమణులిద్దరు ఎక్కడా రాజీపడకుండా నటిస్తున్నారు. ఈ సినిమాకు హాలీవుడ్ స్టంట్ మాస్టర్లు పనిచేస్తున్నారు. అయితే ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో తాజాగా మానుషీ చిల్లర్ కూడా భాగమైంది. అమ్మడు ఇందులో ఓకీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. దీంతో మానుషీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. అలియా, శార్వరీ పాత్రలపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. ఇద్దరు పోటా పోటీగా నటిస్తున్నారు. మరి మానుషీ పాత్ర తెరపై కనిపించినంతసేపైనా విజిల్స్ వేయించాలా? ఉంటుందా? అన్నది చూడాలి. ఈ బ్యూటీ టాలీవుడ్ కి సుపరిచితమే. మెగా వారసుడు వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఆపరేషన్ వాలైంటైన్‌లో హీరోయిన్ గా నటించింది. అదే అమ్మడికి తొలి తెలుగు సినిమా. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత మళ్లీ తెలుగులో ఛాన్స్ రాలేదు. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తోంది. మాలిక్ టెహ్రాన్ చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. తాజాగా ఆల్ఫాలో ఛాన్స్ అందుకోవడంతో మానుషీ పేరు బాలీవుడ్ లో జోరుగా మారుమ్రోగుతుంది. బాలీవుడ్ లో మానుషీ కెరీర్ సామ్రాట్ పృథ్వీరాజ్ తో మొదలైన సంగతి తెలిసిందే.






## 'లస్ట్ స్టోరీస్ 3' చెమటలు పట్టించడం ఖాయం

లస్ట్ స్టోరీస్ మొదటి భాగం 2018 లో, లస్ట్ స్టోరిస్ రెండో భాగం 2023 లో విడుదలయ్యాయి. నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ బోల్డ్ కంటెంట్ కారణంగా పెద్ద సక్సెసైంది. రాధిక ఆప్టే మొదటి నుంచి నెట్ ఫ్లిక్స్ తో సత్సంబంధాలు కొనసాగిస్తున్న నటి. బోల్డ్ సిరీస్ మొదటి భాగంలో టూమచ్ గా ఘాటైన సన్నిశాల్లో నటించిన రాధిక ఈ సిరీస్ కి వన్నె తెచ్చింది. అందుకే ఇప్పుడు ఫ్రాంచైజీ మూడో భాగంలో రాధిక నటిస్తోందని తెలియగానే అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. మరోసారి గ్లామ్ ట్రీట్ కి కొదవేమీ ఉండదన్న అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా పీపింగ్‌మూన్ కథనం ప్రకారం.. %-%లస్ట్ స్టోరీస్ 3%-%కి ముగ్గురు దర్శకులు పని చేస్తున్నారు. ఈ ఫ్రాంచైజీలో ఒక ఎపిసోడ్ కి విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వం వహిస్తుండగా, ఈ ఎపిసోడ్ లో రాధికా ఆప్టే తెరపై కన్నులపండగ చేయనుంది. ఇతర భాగాలకు శకున్ బాత్రా, కిరణ్ రావు దర్శకత్వం వహిస్తున్నారని సమాచారం. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. మొదటి భాగంలో అనురాగ్ కశ్యప్ విభాగంలో ఆప్టే నటించింది. తర్వాత రాధిక ఆప్టే లస్ట్ స్టోరీస్ 3 కోసం తిరిగి ఫ్రాంచైజీలో చేరింది. ఈ సంవత్సరం చివర్లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. నెట్ ఫ్లిక్స్ తో సుదీర్ఘ అనుబంధం కొనసాగిస్తున్న రాధిక ఆప్టే ఇదే ఓటీటీ కోసం మరో రెండు ప్రాజెక్టుల్లో నటిస్తోంది. లస్టో స్టోరీస్ సిరీస్ లో గత రెండు భాగాలను పరిశీలిస్తే.. నీనా గుప్తా, కాజోల్, కొంకోన సేన్ శర్మ, విజయ్ వర్మ, భూమి పెడ్నేకర్ తదితరులు ఫ్రాంచైజీలో భాగమయ్యారు. రాధిక ఇతర ప్రాజెక్టుల వివరాల్లోకి వెళితే.. యష్ రాజ్ ఫిల్మ్స్ క్రైమ్ డ్రామా సిరీస్ %-%అక్కా%-%, కీర్తి సురేష్ - నవాజుద్దీన్ సిద్ధిఖీ లతో కలిసి %-%రాత్ అకేలి హై 2%-% చిత్రాల్లోను రాధిక నటిస్తోంది. ఇవే కాదు.. టిస్కా చోప్రా దర్శకత్వం వహించిన తొలి చిత్రం %-%సాలీ మొహబ్బత్%-%లో కూడా ఆప్టే కనిపిస్తుంది. లస్ట్ స్టోరీస్ 3కి దర్శకత్వం వహిస్తున్న ఇతర భాగాల నటుల గురించి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## హరిహర వీరమల్లు షూటింగ్ బిజీలో పవన్ కళ్యాణ్



'హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు– ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1–స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కర ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.

## శుభం ఓ మంచి మూవీ.. ఆదరించండి

### నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంణతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు–న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మిడియాలో వైరల్ అవుతుంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463